# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | ఆదివారం, 20 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 74 | పేజీలు 06 | వెల : 6/-


### కబ్జాదారులకే

## కూల్చివేతల భయం

- బడాబాబుల పాలిట హైడ్రా అంకుశం
- పేదలకు మేలు జరిగితే ఓర్వలేకపోతున్నారు
- నిరుపేదలకు మంచి భవిష్యత్ అందించాలనే మూసీ పునరుజ్జీవం
- హరీశ్ నీవు కాదు.. ఫామ్‌హౌస్‌లో పడుకున్న వాళ్లను రమ్మను
- రాజీవ్ సద్భావన యాత్ర సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- రాజీవ్ సద్భావన యాత్ర సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువులను ఆక్రమించుకుని పెద్ద పెద్ద భవంతులు కట్టిన కబ్జాదారులకే కూల్చివేతల భయ పట్టుకుంది.. బడాబాబుల పాలిట హైడ్రా అంకుశంగా మారింది.. కానీ పేదలకు మేలు జరుగుతుంటే కొందరు ఓర్వలేకపోతున్నారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని చార్మినార్ వద్ద శనివారం నిర్వహించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర సంస్మరణ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రాజీవ్ గాంధీ సద్భావన అవార్డును మాజీ మంత్రి గీతారెడ్డికి బహూకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే కాంగ్రెస్ హయాంలో దేశంలో పేదలకు మేలు జరిగిందన్నారు.

మిగతా 6లో..

## రాష్ట్రంలో రిజర్వేషన్ల రద్దుకు కుట్ర..

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి సంజయ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో రిజర్వేషన్ల రద్దుకు కుట్ర జరుగుతోందని, ఇందులో భాగంగానే జీవో 29 జారీ అయ్యిందని బీజేపీ నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు ఉంచుతారా? రద్దు చేస్తారా? అన్నదానిపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షను నిజాయితీగా నిర్వహించాలన్న ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. శనివారం గ్రూప్-1 అభ్యర్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో సచివాలయం ముట్టడి ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు ఉద్రిక్తత మధ్య జరిగిన ర్యాలీలో బండి సంజయ్‌ని పోలీసులు అదుపులో తీసుకొని.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. అక్కడే సంజయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రూప్-1 పరీక్ష రద్దు కావాలని అభ్యర్థులెవరూ కోరుకోవడం లేదని, రీ షెడ్యూల్ చేయాలని మాత్రమే కోరుతున్నారని తెలిపారు. 'రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది అభ్యర్థులు టెన్షన్‌లో ఉన్నరు. వారు పరీక్ష రాసే పరిస్థితిలో లేరు. హైకోర్టులో 22 కేసులున్నయి. తీరా పరీక్ష రాసిన తర్వాత కోర్టు తీర్పు మరోలా వస్తే తమ కష్టం వృథా అవుతుందన్నదే అభ్యర్థుల ఆందోళన. భవిష్యత్తులో న్యాయ పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే.. పరీక్షను రీషెడ్యూల్ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు' అని బండి సంజయ్ వివరించారు.

మిగతా 6లో..

## సికింద్రాబాద్‌లో ఉద్రిక్తత



**ముత్యాలమ్మ ఆలయం వరకు హిందూ సంస్థల ర్యాలీ**

**రోడ్డుపై బైటాయించి నిరసన..**

**గొడవ చేసే యత్నం**

**అడ్డుకున్న పోలీసులు, లాఠీచార్జి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ ధ్వంసం ఘటనపై ఇప్పటికే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో శనివారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సుమారు 2 వేల మంది మహంకాళి ఆలయం నుంచి ముత్యాలమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుడి వద్ద ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గుడికి సమీపంలో ఉన్న మరో ప్రార్థన మందిరంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా.. వెంటనే పోలీసులు అప్రమత్తమై అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, మత సంస్థల నిర్వాహకుల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ క్రమంలో పోలీసులపై కొందరు రాళ్లు, చెప్పులు, కర్రలు విసిరారు. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు లాఠీచార్జి చేసి వారిని చెదరగొట్టారు. ఈ ఘటనలో ముగ్గురు ఆందోళనకారులు, ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. వీరిని వెంటనే ఆస్పత్రికి తరలించారు.

### మళ్లీ గుమిగూడిన ఆందోళనకారులు

పోలీసులు చెదరగొట్టిన కొద్దిసేపటికే మళ్లీ ఆలయం ఎదుట ఆందోళనకారులు గుమిగూడారు. దాంతో వివిధ పోలీసు స్టేషన్లు, టాస్క్‌ఫోర్స్, రాపిడ్ యాక్షన్ విభాగాల నుంచి భారీగా పోలీసులు అక్కడ మోహరించారు. ఈ క్రమంలో ఆందోళనకారులు రెచ్చగొట్టేలా ప్రవర్తించినా పోలీసులు చాలా వ్యూహాత్మకంగా వ్యవహరించారు. వారిని నిలువరించి ఒక్కొక్కరిని బయటకు పంపారు.

## జీవో 29 రద్దు చేయండి

**చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన కేంద్ర మంత్రి బండి**

**తెలుగుతల్లి ఫ్లైఓవర్ వద్ద అడ్డుకున్న పోలీసులు**

**నిరుద్యోగులకు మద్దతు తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు**

**గో బ్యాక్ అంటూ బీజేపీ కార్యకర్తల నినాదాలు**

**ఇరు పార్టీల శ్రేణుల మధ్య తోపులాట**

**దాసోజు, ఆర్ఎస్ ప్రవీణ్‌తో సహా పలువురి నేతల అరెస్టు, తరలింపు**

**బండి సంజయ్ ను బీజేపీ ఆఫీస్‌కు తరలించిన పోలీసులు**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

జీవో 29 రద్దు చేయాలనీ, గ్రూపు-1 మెయిన్స్ పరీక్ష వాయిదా వేసి సుప్రీంకోర్టు తీర్పు తర్వాతనే నిర్వహించాలని నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలు రాజకీయ రంగు పులుముకున్నాయి. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గ్రూపు-1 బాధిత అభ్యర్థులతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. శుక్రవారం జరిగిన లాఠీచార్జి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిటీలైబ్రరీలో నిరుద్యోగులతో భేటీ అయ్యేందుకు బయలుదేరిన ఆయన అకస్మాత్తుగా అశోక్‌నగర్ చౌరస్తాలో రోడ్డుపై బైటాయించారు. అప్పటికే అక్కడ బీజేపీ కార్యకర్తలు, నిరుద్యోగులు పెద్దఎత్తున పోగయ్యారు.'సీఎం డౌన్‌డౌన్.. జీవో 29 రద్దు చేయాలి.. గ్రూపు-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలి.. న్యాయం కావాలి' అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అదే సమయంలో చలో సెక్రటేరియేట్‌కు తరలిరావాలని బండి పిలుపునిచ్చారు. అయితే, నిరుద్యోగులు, బీజేపీ కార్యకర్తలు ముందుకెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. కాసేపటి తర్వాత నిరుద్యోగులు, బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని ర్యాలీగా ముందుకుసాగారు. వారిని అడ్డుకున్న పోలీసులు బండి సంజయ్‌ని తరలించేందుకు యత్నించారు. కానీ, నిరుద్యోగులు అడ్డుకున్నారు. కొద్దిముందుకు వెళ్లగానే తెలుగు తల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మరోమారు బండి సంజయ్ బైటాయించారు.

మిగతా 6లో..

## మూడు నెలలు కాదు.. మూడేళ్లు ఉంటా

**మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీకి డబ్బులు అవసరం**

**మూటలు పంపేందుకే మూసీ ప్రాజెక్టు.. మేం చందా ఇస్తాం.. ఢిల్లీకి పంపు**

**నాగోల్ ఎస్టీపీ పరిశీలనలో కేటీఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"ప్రాజెక్టులో ఇళ్లు కోల్పోయే వారి కోసం మూడు నెలలు కాదు.. మూడేళ్లు కూడా మూసీ పక్కన ఉండేందుకు సిద్ధం. నా చిన్నతనంలో నింబోలి అడ్డా, మొజంజాహి మార్కెట్ పక్కన మయూరి హోటల్‌లో ఉన్నాను. అవి మూసీకి దగ్గరగా ఉంటాయి. మహబూబ్‌నగర్ నుంచి వచ్చిన సీఎంకు హైదరాబాద్ గురించి తెలియకపోవచ్చు. చిన్నప్పటి నుంచీ ఇక్కడే ఉన్న నాకు తెలుసు" అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవం, బ్యూటిఫికేషన్‌కు తాము వ్యతిరేకం కాదని, మూసీ పేరిట లూటిఫికేషన్, ఢిల్లీ మూటల దోపిడిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రజాధనం లూటీ చేసి ఢిల్లీకి మూటలు పంపేందుకే మూసీ ప్రాజెక్టు అని ఆరోపించారు. నాగోల్‌లోని సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ను శనివారం మాజీ మంత్రులు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "మహారాష్ట్ర, జార□ండ్ రాష్ట్రాల్లో ఎన్నికలున్నాయి. అక్కడి ఖర్చులకు రాహుల్ గాంధీకి పైసలు అవసరం. ఆ పార్టీకి ఉన్నది తెలంగాణ ఒక్కటే. కర్ణాటకలో ప్రభుత్వమున్నా అక్కడి సీఎం ముడా స్కాంలో ఇరుక్కున్నాడు. అందుకే తెలంగాణను కాంగ్రెస్ ఆర్థిక వనరుగా వినియోగించుకుంటోంది. మూసీ పేరిట ప్రజాధనం, హైడ్రాతో బిల్డర్ల వద్ద వసూలు చేసి పదవి కాపాడుకునేందుకు ఢిల్లీకి పంపుతున్నాడు. అయ్యా.. రేవంత్ రెడ్డి.. నీకు పదవి కాపాడుకునేందుకు పైసలు కావాలంటే మేం చందాలు వేసుకొని ఇస్తాం.ఢిల్లీకి పంపు. కానీ, పేదల కడుపు కొట్టి వేల కోట్ల దోపిడి చేస్తామంటే మాత్రం ఒప్పుకోం" అని వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవాన్ని కేసీఆర్ ప్రభుత్వమే ప్రారంభించిందని, ఎస్టీపీల నిర్మాణం చేపట్టామని, మూసీకి ఇరువైపులా 15 బ్రిడ్జిలు నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. ఇవన్నీ పూర్తయ్యాక రివర్ బెడ్‌లోని 900 నిర్మాణాల యజమానులను ఒప్పించి వారికి ప్రత్యామ్నాయం కల్పించి సుందరీకరణ పనులు చేయాలని భావించామన్నారు. మూసీ వెంట రూ.10 వేల కోట్లతో ఎక్స్‌ప్రెస్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదించామని, మొత్తం ప్రాజెక్టుకు రూ.15-16 వేల కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. కొత్తగా రేవంత్‌రెడ్డి చేయాల్సిందేం లేదని, తమ హయాంలో రూపొందించిన ప్రణాళికలు అమలు చేస్తే చాలని పేర్కొన్నారు. తాము చేసిన పనులను రేవంత్ రెడ్డి తన ఖాతాలో వేసుకుంటున్నాడని, కేసీఆర్ కట్టించిన ఇళ్లను మూసీ నిర్వాసితులకు ఇస్తున్నాడని, తమ హయాంలో నిర్మాణం చేపట్టిన ఎస్టీపీలకు ఆయన ప్రారంభోత్సవం చేశాడని ఎద్దేవా చేశారు. "పాఠశాలల్లో చాక్‌పీసలకు పైసల్లేవు. ఆస్పత్రుల్లో మందు గోలీలకు డబ్బుల్లేవ్. బస్తీ దవాఖానాల్లో వైద్యులకు వేతనాలివ్వరు. హోం గార్డులకు జీతాలియ్యరు. రైతు భరోసా లేదు. రుణ మాఫీ చేయరు. తులం బంగారం ఇయ్యరు. ఆరు గ్యారంటీల అమలుకు నిధులు లేవంటున్నారు. మరి మూసీకి రూ.1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తెస్తారు?" అని ప్రశ్నించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
20-10-2024


## ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ (ఏటీసీ) నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర, బాలికల ఐ.టీ.ఐ ప్రాంగణాలలో నూతనంగా నిర్మిస్తున్న ఏటీసీ భవన సముదాయాల నిర్మాణ పనులను కలెక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, ఎప్పటిలోగా పనులు పూర్తవుతాయని అధికారులను ప్రశ్నించారు. మరో మూడు మాసాలలో ఏ.టీ.సీ కేంద్రాల భవన సముదాయాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే తొలివిడతగా మంజూరీ లభించిన నిజామాబాద్, బోధన్, కమ్మర్పల్లి ఐ.టీ.సీలలో ప్రవేశాలు చేపట్టినందున వీటి భవన నిర్మాణ పనులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వారం సంబంధిత శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి సైతం నిర్మాణ పనుల పరిశీలనకు విచ్చేసే అవకాశాలు ఉన్నందున నాణ్యతతో యుద్ధప్రాతిపదికన పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. వీటి నిర్మాణాల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే తమ దృష్టికి తేవాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## అనాధ బాలల కోసం భవిష్యజ్యోతి ట్రస్ట్ ఏర్పాటు అభినందనీయం





### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు దాతలు తోడ్పాటును అందించాలని పిలుపు పాల్గొన్న జిల్లా జడ్జి, సీ.పీ, బెటాలియన్ కమాండెంట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అనాధ బాలలకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉజ్వల భవితకు బాటలు వేయాలనే మహోన్నత సంకల్పంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భవిష్యజ్యోతి ట్రస్ట్ ను నెలకొల్పడం ఎంతో అభినందనీయమని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. తల్లిదండ్రులు లేని చిన్నారుల అభ్యున్నతి కోసం ఏర్పాటైన ఈ ట్రస్ట్ కు అన్ని వర్గాలకు చెందిన దాతలు విరివిగా విరాళాలు సమకూర్చి తమవంతు తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో అనాధ పిల్లల కోసం ఏర్పాటైన ట్రస్ట్ ను కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. శనివారం కోర్టు భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల అధ్యక్షత వహించగా, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, డిచ్పల్లి పోలీస్ బెటాలియన్ కమాండెంట్ రోహిణి ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., నా అనేవారెవరు లేని అనాధ బాలికలకు ప్రాథమిక దశ నుండే నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలనే దృక్పథంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నెలకొల్పిన ట్రస్ట్ కు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. సాధారణంగా న్యాయ సేవాధికార సంస్థలు లోక్ అదాలత్ ల నిర్వహణ, న్యాయ పరమైన అంశాలపై అవగాహన సదస్సులు వంటి వాటికే పరిమితమవుతాయని, అందుకు భిన్నంగా నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అన్ని శాఖలను సమన్వయము చేసుకుంటూ విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుండడం ముదావహం అని ప్రశంసించారు. స్వీయ రక్షణ కోసం రికార్డు స్థాయిలో 11 వేల మంది బాలికలకు కరాటేలో శిక్షణ ఇప్పించడం, గ్రామాభివృద్ధి కమిటీల పనితీరును మెరుగుపరచే... పెంపొందించే కార్యక్రమాలను నిర్వహించడం వంటి అనేకానేక కార్యక్రమాలను డీఎల్ఎస్ఏ చేపట్టిందని గుర్తు చేశారు. ఇదే కోవలో అనాధ బాలలకు మెరుగైన విద్యను అందించాలనే సదాశయంతో ట్రస్ట్ ను నెలకొల్పడం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము అనాథలం అనే భావనను విడనాడి, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనాధ బాలలకు ఉచితంగా ప్రవేశాలు కల్పించిన కాకతీయ స్కూల్, రవి పబ్లిక్ స్కూల్, నిర్మల హృదయ పాఠశాలల యాజమాన్యాలను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.

### అనాధలకు నాణ్యమైన విద్య, తోడ్పాటు కోసం భవిష్య జ్యోతి ట్రస్ట్.. జిల్లా జడ్జి సునీత కుంచాల

జిల్లా జడ్జి కుంచాల సునీత మాట్లాడుతూ.., నిజామాబాద్ లోని బాలసదన్ లో ఆశ్రయం పొందుతున్న అనాధ బాలలకు నాణ్యమైన విద్యను ఇప్పిస్తూ వారికి అన్ని విధాలుగా తోడ్పాటుగా నిలవాలనే ఆశయంతో భవిష్య జ్యోతి ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల చదువుతో పాటు వారికి అవసరమైన ఇతర సదుపాయాలన్ని ట్రస్ట్ ద్వారా సమకూరుస్తామని తెలిపారు. కోరిన వెంటనే 30 మంది అనాధ బాలికలకు ఉచితంగా ప్రవేశాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన కాకతీయ, రవి పబ్లిక్, నిర్మల హృదయ్ పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున జిల్లా జడ్జి కృతజ్ఞతలు ప్రకటించారు. అదేవిధంగా నలుగురు అనాధ బాలలను పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ దత్తత తీసుకున్నారని తెలుపుతూ, సీ.పీ కనబర్చిన సేవా దృక్పథాన్ని అభినందించారు. అనాధ బాలలకు చక్కటి భవిష్యత్తును అందించేందుకు వీలుగా దాతలు భవిష్య జ్యోతి ట్రస్ట్ కు విరాళాలు అందించి తమ ఉదారత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ పేరిట ప్రత్యేకంగా నిజామాబాద్ నగరంలోని ఐ.సీ.ఐ.సీ.ఐ బ్యాంకు, నాందేవ్ వాడ బ్రాంచ్ లో అకౌంట్ ను తెరవడం జరిగిందని తెలిపారు. దాతలు తమ విరాళాలను భవిష్య జ్యోతి, అకౌంట్ నెంబర్: 354705001646, ఐ.ఎఫ్.ఎస్.సీ కోడ్: ఐసీఐసీ 003547, ఐసీఐసీఐ బ్యాంకు, నాందేవ్ వాడ బ్రాంచ్ లో జమ చేయవచ్చని సూచించారు.

### దత్తత తీసుకునే అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నాను.. సి పి కల్మేశ్వర్

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ.., అనాధ బాలలను దత్తత తీసుకునే అవకాశం కలగడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తాను బదిలీపై వెళ్తున్నప్పటికీ దత్తత తీసుకున్న బాలలకు తనవంతు తోడ్పాటును అందిస్తుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి టీ. శ్రీనివాస్, ప్రైవేట్ విద్య సంస్థల నిర్వాహకులు సి. హెచ్. రజనీకాంత్, సరళా మహేందర్ రెడ్డి, కాటిపల్లి మహేందర్ రెడ్డి, రెవరెండ్ సిస్టర్ సరిత, న్యాయాధికారులు, బాలసదన్ చిన్నారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అఖిల భారత ప్రగతి శీల విద్యార్థి సంఘం నాయకులు శనివారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతిపత్రం అందజేసి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ మాట్లాడుతూ సెమిస్టర్ పరీక్ష పత్రాలు దిద్దడంలో ప్రొఫెసర్ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత మే నెలలో సెమిస్టర్ పరీక్షలలో ఫెయిల్ అయిన వారు రీవాల్యుయేషన్ లో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించడం పలు అనుమానాలకు దారి తీస్తుందని అన్నారు. పరీక్ష పేపర్లు దిద్దటంలో ప్రొఫెసర్ ల నిర్లక్ష్యం ఉందని అన్నారు. ఇంప్రూవ్మెంట్ పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సంఘం నాయకులు రవి తేజ, కీర్తన, అమూల్య, వెంకటేష్, కార్తీక్, కావేరి, మనీషా,అరుణ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్పీలో మైనర్ బాలిక అదృశ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామానికి చెందిన ఓమైనర్ బాలిక అదృశ్యమైన ఘటన శనివారం చోటుచేసుకొంది.పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన 15 ఏండ్ల బాలిక ఒకేషనల్ కాలేజీకి వెళ్ళి తిరిగి రాలేదని దీంతో మైనర్ బాలిక తండ్రి గీకురు శ్రీని వాస్ పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

## రాష్ట్రస్థాయి డ్రామా ఫెస్టివల్లో విజయ్ విద్యార్థులకు ప్రథమ స్థానం

### బెంగళూరులో జరిగే దక్షిణ భారత స్థాయి పోటీలకు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



ఎస్ సి ఈ ఆర్ టి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి డ్రామా ఫెస్టివల్ లో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన విజయ్ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ఇటీవల హైదరాబాద్ లోని విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మ్యూజియంలో నిర్వహించిన ఈ పోటీలకు రాష్ట్రంలోని 28 జిల్లాల విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. ఇందులో భాగంగా విజయ్ హై స్కూల్ విద్యార్థులు “సేవ్ వాటర్ హైడ్రా హెూప్” అనే నాటికను ప్రదర్శించారు. ఈ నాటిక ప్రదర్శన ప్రథమ స్థానాన్ని అందించింది. దీంతో ప్రథమ స్థానం సాధించిన విజయ్ హై స్కూల్ విద్యార్థుల బృందం నవంబర్ 14, 15 తేదీలలో కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగే దక్షిణ భారత స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నాటిక ప్రదర్శనలో విద్యార్థులు జితేంద్రియని రచించిన ఈ నాటకానికి పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి దర్శకత్వం వహించారు. అదేవిధంగా శరన్ తేజ సహాయక దర్శకత్వం వహించగా వీటితోపాటు శరన్ తేజ, తరుణ్, సిరివేద, తనుశ్రీ, రౌధా జహన్, రవితేత్రేయి, రాజ్ కిరణ్ రెడ్డి, శ్రీకర్, రోహన్ రెడ్డి లను పాఠశాల వ్యవస్థాపకురాలు, విజయ్ విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ అమృతలత అభినందించారు.

## ఈటెల రాజేందర్‌కు ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ను నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ను బిజెపి కంటేశ్వర్ మండల అధ్యక్షుడు రోషన్ లాల్ బోర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, బిజెపి జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగా రెడ్డి చేతుల మీదగా శివాజీ మహారాజ్ విగ్రహం బహుకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, బిజెపి అర్బన్ కోఆర్డినేటర్ నాగోళ్ళ లక్ష్మీనారాయణ, సంజు, ఆనంద్ రావు, మేకల సాయి ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరాంకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఎమ్మెల్సీగా ఎన్నికైన అనంతరం వివిధ అధికారిక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రానికి మొదటిసారిగా విచ్చేసిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో గల ఉద్యోగుల సమస్యలపై చర్చించగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ... త్వరలో సమస్యల%శీ%న్నింటినీ సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి, పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, టీజీవో జిల్లా కార్యదర్శి సంఘం అమృత్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, జాఫర్ హుస్సేన్, అతిక్, సంజీవయ్య, జాకీ హుస్సేన్, నిరంజన్ గౌడ్, ఉమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల వేతనం రూ.26వేలు అమలు చేయాలి



### మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 23న ధర్నా నిర్వహించనున్నట్లు బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మిక, ఉద్యోగులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, మృతి చెందిన కార్మిక ఉద్యోగి కుటుంబానికి రూ.50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న ఉదయం 11గంటలకు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ వాటర్ సప్లై స్ట్రీట్ లైట్స్, ఫిల్టర్ బెడ్స్, గార్డెన్స్, శానిటేషన్ డ్రైవర్స్ , మరియు శానిటేషన్ కార్మికులు, జవాన్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని దండి వెంకట్ కోరారు. మున్సిపల్ ఔట్ సోర్సింగ్ రంగంలో అత్యంత శ్రమ దోపిడికి గురవుతున్న బహుజన కార్మికులకు కనీస వేతనం అమలు చేయకపోవడం వల్లే ఆర్థికంగా అత్యంత వెనుకబాటుకు కారణమవుతున్నారని దండి వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొమ్ము రాహుల్, కార్యదర్శులు అయిటి హరిష్ , బిఎల్ టీయూ జిల్లా నాయకులు రాజేష్ పాల్గొన్నారు.

## హిందువులపై లాఠీ ఛార్జ్ చేయడానికి బిజెపి తీవ్రంగా ఖండిస్తుంది

### రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడలేని సీఎం వెంటనే రాజీనామా చేయాలి

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సికింద్రాబాద్ ముత్యాలమ్మ విగ్రహాన్ని ద్వాంసం చేసిన సంఘటన పై ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా స్పందిస్తూ హిందువులు భక్తి శ్రద్ధలతో కోలుచుకునే ముత్యాలమ్మ విగ్రహాన్ని ద్వాంసం చేసిన సలీమ్ సల్మాన్, అతనిని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన జాకిర్ నాయక్ లను శిక్షించకుండా శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న హిందువులపై అమానుషంగా పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఎంఐఎం నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారిన నయ నిజాం రేవంత్ ముఖ్యమంత్రి బాధ్యతలు మరచి ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపుతప్పిందని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలనను గుర్తు తెచ్చే విదంగా రేవంత్ పాలన కొనసాగుతుందని మండిపడ్డారు. హిందూ ఆడబిడ్డల పై, హిందూ దేవి, దేవతలపై, దేవాలయాలపైన దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ ముస్లిం వర్గానికి కొమ్ముకాయడం అనేది దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడలేని ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసారు. హిందూ దేవి, దేవతల పై దాడులు చేస్తున్న దోషులు ఎంతటివారినైనా కఠినంగా శిక్షించాలని, మరల ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేదంటే 80% ఉన్న హిందువుల ఓపిక, సహనాన్ని పరీక్షస్తే తరువాత జరిగే పరిణామలకు ఈ సర్కారే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.



TIMES OF VARTHA (20-10-2024)MADD_times of varha main (13-2).qxd 10/20/2024 6:28 AM Page 3





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
20-10-2024



# ఆలయాల్లో కట్టడాలకు తనవంతు సహాయ సహకారాలు







## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాబోవు రోజుల్లో ఆలయాల్లో నిర్మించబోయే నిర్మాణాలకు తన వంతు బాధ్యతగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమా ర్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని గంగాస్థాన్ లో ఉన్న ఉత్తర తిరుపతి క్షేత్రంలో శ్రీ శ్రీ శ్రీ గణపతి సచిదానంద స్వామి వారితో కలిసి మందిరములో నూతన కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఆలయంలో ఎలాంటి కట్టడాలు కట్టిన తన సహకారం కచ్చితంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. భక్తి, నమ్మకం ఉంటె భగవంతుడే కనిపిస్తాడని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గణపతి సచిదానందా స్వామి వారిని 1997లో మొదటి సారి కలిశానని అయన గుర్తు చేసుకున్నారు. అప్పటినుంచి స్వామి వారితో అనుబంధం ఉందని మహేష్ కుమార్ గౌడ్ అన్నా రు. అయన వెంట బాల్కొండ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, శేఖర్ గౌడ్, విపుల్ గౌడ్, శ్రీనివాస్, బొబ్బిలి రామకృష్ణ, కాండికంటి నరేందర్, మహీందర్ ఉన్నారు.

# ఘనంగా 34వ వార్షికోత్సవ రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర

## ముఖ్య అతిధిలుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హైదరాబాద్ చార్మినార్ నందు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర 34వ సంవత్సరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహించిన వారు కొప్పిశెట్టి నిరంజన్ వారి కుమారుడు కొప్పిశెట్టి రాఘవేందర్ రాజీవ్ సద్భవన్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గీతారెడ్డి దంపతులకు రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించినారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్యులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం నుంచి శేరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరావు, సునీల్ యాదవ్, ప్రవీణ్ కుమార్, ఫణింద్ర, కుమార్ లక్ష్మీనారాయణ, మొయిజ్, నితీష్ గౌడ్, రామకృష్ణారెడ్డి బాబురావు, శేషగిరి నాయుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



## జేఏసీ చైర్మన్ ఐ. గోపాల్ శర్మ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ స్పూర్తిని రగిలించి రాష్ట్ర సాధనలో ముందుండి జేఏసీని నడిపించిన ఉద్యమ నేత ప్రొఫెసర్ కోదండరాం సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జేఏసీ చైర్మన్ ఐ. గోపాల్ శర్మ పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమం ఆదివారం ఉదయం 11 గంటలకు నిజామాబాద్ నగరంలో టీఎన్జీవో భవన్ లో గంటలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఈ సందర్భంగా శనివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో జేఏసీ కన్వీనర్ గైని గంగారాం, అధికార ప్రతినిధి వి. ప్రభాకర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన వారి ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదని గుర్తు చేశారు. ఆనాడు ఏ ఒక్క పార్టీతో తెలంగాణ రాష్ట్రం సాధ్యం కాదని మేధావులు, ఉద్యమ నాయకులు చర్చించి జే ఏ సి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జేఏసీ చైర్మన్ కోదండరాం ను ఎమ్మెల్సీగా నియమించిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. మేధావులు, విద్యావేత్తలు పార్టీలకు అతీతంగా నాయకులు విచ్చేసి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ గోపాల్ శర్మ, కన్వీనర్ గైని గంగారాం, అధికార ప్రతినిధి వి. ప్రభాకర్, కో కన్వీనర్ ఎఫ్సీఎల్ భాస్కర్, పీఎంపీ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ మోహన్, మైనార్టీ జేఏసీ ఎస్. కే. నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల నిజామాబాద్ ఐద్వా జిల్లా కమిటీ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత జిల్లా అధ్యక్షురాలు అనిత మాట్లాడుతూ ప్రజాస్వామ్యం సమానత్వం స్త్రీ విముక్తికై నిరంతర పోరాటాలు నిర్వహిస్తూ హింస లేని సమాజం కోసం పోరాడుతున్న ఐద్వా 4వ రాష్ట్ర మహాసభ భద్రాద్రి కొత్తగూడెంలో జరగబోతున్నాయన్నారు. మహాసభను జయప్రదం చేయడం కోసం అన్ని జిల్లాల నుంచి మహిళలు కదలి వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వనజ, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు ఉచిత విద్య అందిస్తున్న రజనీకాంత్‌కు సన్మానం



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అనాధ విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్న కాకతీయ విద్యాసంస్థల అధినేత సి. హెచ్. రజనీకాంత్ ను జిల్లా జడ్జ్ సునీత కుంచాల, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జిల్లాలోని డిచుపల్లి లో గల మానవతా సదన్ అనాథ విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న విద్యాసంస్థలలో కాకతీయ విద్యా సంస్థలు సైతం ఉచితంగా విద్యను అందిస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రజనీకాంత్ తో పాటు ప్రిన్సిపల్ వొజ్జాల రణదీష్ ను ఘనంగా సన్మానించారు.

# రాణాకలాన్ శివారులో ఎలుగుబంటి ప్రత్యక్షం





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రాణాకలాన్ గ్రామ శివారులోని విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతంలో ఎలుగుబంటి సంచరిస్తుందనే సమాచారంతో అటు సబ్ స్టేషన్ ఉద్యోగులు,అటు గ్రామస్తులు,రైతులు ఆందోళన చెందుతున్నారు.గత మూడురోజుల క్రితం సబ్ స్టేషన్ ప్రాంతంలో ఓ ఎలుగుబంటి తన పిల్లతో సంచరిస్తు రోడ్డుపై అరబోసిన వరి ధాన్యంను తింటూ అటూ ఇటూ తిరుగుతూ ఉన్న దృశ్యాన్ని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గమనించారు.ఈవిషయాన్నీ అటవీశాఖ అధికారులకు తెలియజేయడంతో గతరెండు రోజులుగా ఎలుగు బంటి కోసం వెతుకుతున్నారు. అయితే గ్రామ శివారు ప్రాంతం మొత్తం అటవీ ప్రాంతం కాబట్టి అటవీ జంతువులు సంచరిస్తూ ఉంటాయని రైతులు అరబోసిన ధాన్యన్ని ఆరగిస్తూ తిరుగుతూ ఉంటుందని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. రాత్రిసమయాల్లో విధులు నిర్వహించే విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది సైతం ఎలుగుబంటి సంచారం సమాచారంతో ఆందోళన చెందుతున్నారు.ప్రజలు ఆందోళన చెందవద్దని ఎలుగుబంటిని పట్టుకొనేందుకు స్పెషల్ టీమ్ ను ఏర్పాటు చేశామని అటవీశాఖ అధికారులు తెలిపారు.

# పోలీస్ సిబ్బంది సమస్యలు తెలుసుకున్న పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్






టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా పోలీసుల సమస్యలను పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిబ్బందికి సమస్యలను తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్యాక్రమం నిర్వహించగా ముఖ్య అతిధిగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ హాజరయ్యారు. సిబ్బందికి ఉన్న సమస్యలు సందేహాలు, బాగోగుల గూర్చి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సత్వర చర్యలకు ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బందికి ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరు మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలియజేశారు. సమాజంలో పోలీసుకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావు, అదనపు డి.సి.పి ( లా అండ్ ఆర్డర్ ) బస్వారెడ్డి, ఆర్మూర్, బోధన్, స్పెషల్ బ్రాంచ్, ట్రాఫిక్, ఆర్మూడ్ రిజర్వు సి.సి.ఎస్, సి.సి.ఆర్.బి, ఎ.సి.పిలు, సి.ఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఎ.ఆర్.ఎ స్.ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, హొమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎడపల్లి పెద్దవాగులో యువతి శవం లభ్యం







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రం శివారులోని బోధన్- నిజామాబాదు ప్రధాన రహదారిపై గల పెద్ద వాగులో అనుమానాస్పదస్థితిలో ఓయువతి శవమై తేలిన ఘటన శనివారం చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎడపల్లి మండల కేంద్రం శివారులోని బోధన్ - నిజామాబాదు ప్రధాన రహదారిపై గల పెద్ద వాగులో ఓ యువతి శవం పడి ఉండడాన్ని గమనించిన స్థానిక పశువుల కాపర్లు ఎడపల్లి పోలీసులకు, స్థానికులకు సమాచారం అందించారు.దీంతో ఘటనా స్థలానికి చేరుకొన్న ఎడపల్లి పోలీసులు,బోధన్ రూరల్ సీఐ దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలో యువతి శవం పూర్తిగా కుళ్ళిపోయి దుర్గంధం వెదజల్లుతూ ఉందని తెలిపారు. అయితే ఆమె ఒంటిమీద ఉన్న చూడిదార్ తొలగించబడి ఉందని,శవం పూర్తిగా కుళ్ళిపోవడంతో గుర్తుపట్టలేని స్థితిలో ఉందని తెలిపారు.శవం కుళ్ళి పోవడం చూస్తుంటే ఆయువతి గత నెలరోజులక్రితం మృతిచెంది ఉండవచ్చు అనే అనుమానాలు పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. ఘటన స్థలానికి స్నిఫ్ఫర్ డాగ్, ఫోరెన్సిక్ ల్యాబ్, క్లూస్ టీమ్ నిపుణులను రప్పించి వివరాలు సేకరించారు.ఫోరెన్సిక్ ల్యాబ్ కు అక్కడ పడి ఉన్న వెంట్రుకలను,దుస్తులను తరలించారు.యువతి శవం వాగులోని పొదలల్లో పడిఉండటంతో యువతిని హత్యాచారం చేసి హత్యచేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనుమానస్పద మృతి కింద కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# జాన్కంపేట్ శివారులో గుర్తుతెలియని మహిళ శవం లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామం శివారులో శనివారం ఓ గుర్తుతెలియని మహిళ శవం లభ్యమైంది. ఎడపల్లి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి .. గ్రామ శివారులో గల పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ముందు రథం చెరువులో ఓ 55 నుండి 60సంవత్సరాల వయస్సు గల శవం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు శవాన్ని పరిశీలించి గుర్తుతెలియని మహిళగా కేసు నమోదు చేసి శవాన్ని నిజామాబాదు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.కాగా మృతురాలు 55నుండి 60సంవత్సరాల వయస్సు ఉంటుందని ఎవరైనా మహిళ తప్పిపోయి ఉంటే గానీ సదరు మహిళ వివరాలు తెలిస్తే ఎడపల్లి పోలీసులకు తెలపాలని కోరారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
20-10-2024


# అమరవీరుల ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



అమరవీరుల ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు పిలుపునిచ్చారు. జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం కొత్త బస్టాండ్ చౌరస్తాలో మాజీ శాసనసభ్యులు ఎంసిపిఐయు అగ్ర నాయకుడు మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఓంకార్ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓంకార్ కమ్యూనిస్టు భావాలు కలిగి, సుందరయ్య బాటును ఎంచుకొని, పార్టీ ఆదేశానుసారం నర్సంపేట ఆదివాసి గిరిజన హక్కులకే నిరంతరం పోరాడారని, ఆ సమయంలో అక్కడున్న బూర్జువ భూస్వాముల గుండాలచే అనేకసార్లు హత్య ప్రయత్నం నుండి బయటపడి, అక్కడ ఉద్యమాన్ని బలోపేతం చేశారని, అనేక మందిని హత్యలు చేసి ఉద్యమాన్ని దెబ్బతీయాలని ప్రయత్నాలు చేసినా ఓంకార్ వారిని ఎదుర్కొని, పార్టీని, ప్రజలు కాపాడారని గుర్తు చేశారు. నర్సంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఐదు సార్లు ఏకతాటిగా గెలిచి, ప్రజల గుండెలో చిరస్థాయిగా నిలిచిన అమరజీవి ఓంకార్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడంలో, సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికారం, బీసీ జన గణ కార్యక్రమాలు తీసుకొని, ఈ ప్రాంతంలో ఎంసిపిఐయు ఉద్యమాలు చేస్తుందని తెలిపారు. అక్టోబర్ 17 నుండి 31 వరకు ఆయన వర్ధంతిని రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు వెనుకబడి, రాజ్యాధికారానికి దూరంగా ఉండటాన్ని గమనించిన ఓంకార్ మహాజన ఫ్రెంట్ ను స్థాపించి, తొమ్మిది కమ్యూనిస్టు పార్టీలను ఏకం చేసి, సామాజిక న్యాయమే ధ్యేయంగా తుది శ్వాస వరకు పనిచేశారన్నారు. ఆయన స్థాపించిన ఎంసిపిఐయు పార్టీ దేశంలో విస్తరించి, 17 రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేసుకొని, ఆయన ఆశయ బాటలో పయనిస్తూ, ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఓంకార్ ఆశయాలు అందిపుచ్చుకొని, ఆయన బాటలో పయనిచ్చినప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రమేష్, సతీష్, తొగరి రాహుల్, అరుణ్, రాజు, శ్రీనివాస్, మంజిత్ లు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టులు



టైమ్స్ ఆఫ్ వార్త-నల్గొండ

నల్లగొండ జిల్లా కేంద్రంలోని జర్న లిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయిం పు విషయమై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచన మేరకు నల్ల గొండ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిసి చర్చిం చడం జరిగింది. సాధ్యమైనంత త్వరితగతిన హౌసింగ్ సొసైటీకి కేటాయించిన స్థలం విషయమై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ కలిసిన వారిలో జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులు ఫహిమోద్దీన్, జయ శంకర్ గౌడ్, పులిమామిడి మహేం దర్ రెడ్డి, గాదె రమేష్ తదితరులు ఉన్నారు.

## ఐఎన్టియుసి లింగ వారి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులుగా కురువతి శ్రవణ్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని లింగ వారి గూడెంలో ఐఎన్టీయూసీ నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా కురువతి శ్రవణ్ కుమార్ ను ఐఎన్టియుసి మండల అధ్యక్షులు దౌల గణేష్ నియామక పత్రాన్ని అందజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షులు పూలమోని శంకర్, ఉపాధ్యక్షులు గుండు రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సబ్ కోర్టు భవనం ప్రారంభోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని రామన్నపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సబ్ కోర్టు ప్రారంభోత్సవానికి. ముఖ్య అతిథులుగా పోర్టు .పోలియో .జడ్జి జువాది శ్రీదేవి. హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్. నల్గొండ ఇన్చార్జి జడ్జి సంపూర్ణ ఆనంద్. రామన్నపేట కోర్టు జ్యుడీషియల్ ఆఫీసర్స్ చందన. ఏ ప్రదీప్. పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జెండాగే. రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మజీద్, రామన్నపేట బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి దంతూరి సత్తయ్య. సీనియర్ లాయర్ కొండూరు బాలరాజు. జిల్లా ఐలు అధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి. న్యాయవాదులు కృష్ణ. యాదగిరి .నరసింహ రావు. సీనియర్ న్యాయవాది. జి లింగయ్య. బోనగిరి బార అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి లింగయ్య. కునూరు శ్రీనివాస్. శోభన్, జింకల ప్రభాకర్ పాల్గొన్నారు.

## కాటమయ్య రక్షణ కవచాల కిట్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అనాజిపురం ఫంక్షన్ హాల్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్లను లింగరాజు పల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు బొడిగ ఆనందు మునుకుంట్ల వెంకటేశం వీరికి కాటమయ్య రక్షణ కవచనాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బోడిగే నరసింహ . గౌడ సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొడుకును వాగులోకి తోసేసిన తండ్రి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పెద్ద పూల్ వాగులో కన్న కొడుకుని ఓ కసాయి తండ్రి తోసేసిన ఘటన శనివారం వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బాన్సువాడ మండలం దేశాయి పేట్ గ్రామానికి చెందిన రాములు తన కొడుకు పండరి (14) ని పెద్దా ఫుల్ వాగులతో చేశాడు. కొడుకును వాగులో తోసేసినట్లు భార్య గంగ మనీతో చెప్పడంతో వారు హుటాహుటిన వాగు వద్దకు వెళ్లి పరిశీలించగా పండరి ఆచూకీ లభించలేదు. దీంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కొడుకుని వాగులో ఎందుకు తోసేశాడ నే వివరాలు తెలియాల్సి ఉంది.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట





**పట్టణంలో మూడు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. శనివారం ఆయన పట్టణంలోని వివిధ వార్డులలో నూతనంగా సుమారు 3 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించారు. పట్టణంలోని 13, 14, 15, 18, 19, 23, 24 తదితర వార్డులలో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు, సెప్టిక్ ట్యాంక్ పైప్ లైన్ల తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో పట్టణాన్ని, చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులను అధికారులు పర్యవేక్షిస్తూ, నాణ్యతకు పెద్ద పీట వేయాలని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు రోడ్డు, డ్రైనేజీలు సరిగ్గా లేక నానా ఇబ్బందులు పడ్డారని, కమిషన్ల కోసమే చేపట్టిన కేసీఆర్ పార్కు వంటి పనులకు బదులుగా ప్రజలకు లబ్ధి చేకూరేలా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, పట్టణ మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, మండల తహశీల్దార్ సతీష్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో కంటి సంరక్షణ ఆరోగ్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి






జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య పాఠశాలలో లక్ష్మీనగర్ బ్రాంచ్ లో ప్రతిమ హాస్పిటల్ డాక్టర్ ప్రతిమ తో కలిసి కంటి సంరక్షణ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్ళని రక్షించుకోవడానికీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల మంచిర్యాల జోన్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్, ప్రిన్సిపాల్ అయూబ్, కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ ప్రియాంక, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పై ప్రభుత్వాల వైఖరిని ఖండిస్తున్నాం

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



బీసీ హక్కుల పోరాట సమితి అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు చూపిస్తూ, బీసీ రిజర్వేషన్ల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, 78 సంవత్సరాల ప్రజాస్వామ్యం లో అనేకసార్లు రాజ్యాంగ సవరణ చేసిన కేంద్ర ప్రభుత్వాలు బీసీ లుగా బీసీ సంఘాలుగా చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్లను 50 శాతం పెంచాలని ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో బిసి లా న్యాయమైన డిమాండైనా బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అగ్రకులాలకు రాజ్యాంగ సవరణ చేసి ఈడబ్ల్యూసి రిజర్వేషన్లను అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి, పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు బిసి లా బిసి లకు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి బిసి లకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు శాఖపూరి భీమ్ సేన్, పంపరి వేణుగోపాల్, కీర్తి బిక్షపతి, చంద్రగిరి చంద్రమౌళి, ఆరిందుల రాజేశం, రామగిరి రాజన్న చారి లు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి



**సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజా సంక్షేమం కోసం అనేక హామీలను ఇవ్వడం జరిగిందని, వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం జన్నారం మండల కమిటీ సమావేశం ఒడిపెల్లి ప్రమీల అధ్యక్షతన మురిమాడుగు గ్రామంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి, నెలలు గడిచిపోతున్నా ఇచ్చిన హామీలను అమలు జరపడానికి తగిన శ్రద్ధ పెట్టడం లేదని ఆరోపించారు. పాలక ప్రభుత్వాలపై ప్రజల్లో వస్తున్న అసంతృప్తికి పక్క దారి పట్టించడం కోసం బిజెపి మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో నాటకాలు ఆడుతుందని విమర్శించారు. పాలక ప్రభుత్వాల హామీల అమలు కోసం రాబోయే కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు ప్రజలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జన్నారం మండల కార్యదర్శి కనికరం అశోక్, నాయకులు కొండగొర్ల లింగన్న, కే బుచ్చన్న, ఆత్రం రాజు, దాసండ్ల రాజన్న, అంబటి లక్ష్మణ్, ఎస్ కే అబ్దుల్లా లు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తుంగతుర్తి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్,ఎఫ్.ఎ.సి.ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు హాజరై ప్రారంభించారు. ధాన్యం క్వింటాకు గ్రేడ్'ఏ రకం రూ. 2320,సాధారణ రకం రూ. 2300 ప్రభుత్వం అందిస్తున్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దయా నందం, ఏ.ఈ.ఓ మహితా,ఆర్.ఐ రవీందర్ రెడ్డి, గిరి,ఐ.కె.పి నిర్వాహకులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
20-10-2024


## చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండల కేంద్రంలో శనివారం రోజున చాకలి ఐలమ్మ నూతన విగ్రహానికి భూమి పూజ కార్యక్రమాన్ని చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు నూతన కమిటీ అధ్యక్షులు పూసపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల ఉన్నతి కోసం భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మని కొనియాడారు. యువత ఆమె స్ఫూర్తిలో నడుస్తూ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. చాకలి ఐలమ్మ విగ్ర నిర్మాణ ప్రక్రియలో ఐకమత్యంతో అందరు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పూసపెల్లి యాదగిరి, వడ్లకొండ శ్రీను, శ్రీనివాస్ పూస పెల్లి,దశరథ, నారాయణదాసు నాగరాజు, సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్యం పేరుతో కాఠిన్యం...

### మెడికల్ దందాతో వెయ్యికోట్ల స్కామ్

### హెచ్ఎంఎస్ ఆరోపణ

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి




గత బిఆర్ఎస్ ప్రభుత్వం, అనుబంధ కార్మిక సంఘం టిబిజికే ఎస్ సింగరేణిలో కారుణ్య నియామకాల పేరుతో దోపిడికి తెరలేపి, పది సంవత్సరాలు గుర్తింపు సంఘంగా 17,000 మంది మెడికల్ లో ఒక్కొక్కరి దగ్గర సుమారు 6 లక్షల నుండి 8 లక్షల రూపాయల వరకు వసూలు చేసి, 1000 కోట్ల రూపాయల స్కాంకు పాల్పడిందని సింగరేణి మైనర్స్, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్‌లు ఆరోపించారు. శనివారం ఏరియాలోని రామ కృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి ఆవరణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం గడిచిన 10 ఏండ్ల కాలంలో ఒక నూతన గనిని సైతం తీసుకురాలేదని కానీ మూసివేసిన గనులు లెక్కలేదని, బిఆర్ఎస్ హయాంలోనే 27 వేల కోట్ల రూపాయల బకాయిలు పేరుకు పోయాయని ఆరోపించారు. మెడికల్ అన్ ఫిట్ దందాలో 1000 కోట్ల రూపాయలు భారీ స్కాం నిర్వహించి, అర్హులను అన్ఫిట్ చేయకుండా, డబ్బులు ఇచ్చిన వారికి అన్ఫిట్ చేశారని, ఇదే సింగరేణిలో జరిగిన అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. 17వేల మంది కార్మికులు ఒక్కొక్కరు నుండి 6 నుండి 8 లక్షలు రూపాయల చొప్పున దాదాపు 1000 కోట్ల రూపాయలు మంచినీరుల కార్మికుల చెమటను, రక్తాన్ని జలగల పీల్చుకున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం మెడికల్ దందాలో 1000 కోట్లు స్కామ్ పాల్పడ్డారని ఇప్పుడు సింగరేణిలో పనిచేస్తున్న 40 వేల మంది కార్మికులందరికీ తెలుసునని, వారి కల్లబొల్లి కబుర్లు నమ్మి, మోసపోయే పరిస్థితిలో కార్మికులు లేరన్నారు. కార్మికులకు మేలు చేయమంటే గత గుర్తింపు సంఘం నాయకుడు అవినీతితో మాల్స్, ఫంక్షన్ హాల్స్ నిర్మించుకున్నారని విమర్శించారు. సింగరేణికి మరల మంచి రోజులు వచ్చేలా కనిపిస్తున్నాయని, కార్మిక పక్షపాతి సిఎండి బలరాం నాయక్ హయాంలో సింగరేణికి స్వర్ణ యుగానికి బీజం పడిందని తెలిపారు. మెడికల్ దందాపై సిబిఐ విచారణ పెట్టించి, అవినీతిపరుల గుండెల్లో రైలు పరిగెత్తిస్తున్న బలరాం నాయక్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. సిబిఐ విచారణలో దోషులుగా తేలిన అవినీతిపరుల పేర్లు వెల్లడించి, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడానికి నిర్ణయం తీసుకున్న సీఎండి బలరాం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాసరెడ్డి, చొప్పరి రామస్వామి లు పాల్గొన్నారు.

## వెంపటిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు హాజరై ప్రారంభించారు.ధాన్యం క్వింటాకు గ్రేడ్'ఏ రకం రూ.2320,సాధారణ రకం రూ.2300 ప్రభుత్వం అందిస్తున్న అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దయానందం,ఏ.ఈ.ఓ మహితా,ఆర్.ఐ రవీందర్ రెడ్డి,ఐ.కె.పి నిర్వాహకులు పాల్గొన్నారు.

## గొట్టిపర్తిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



టైమ్స్ అఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ,ఎఫ్.ఎ.సి.ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు హాజరై ప్రారంభించారు.ధాన్యం క్వింటాకు గ్రేడ్'ఏ రకం రూ.2320,సాధారణ రకం రూ.2300 ప్రభుత్వం అందిస్తున్నది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దయానందం,ఏ.ఈ.ఓ మహితా,ఆర్.ఐ రవీందర్ రెడ్డి,ఐ.కె.పి నిర్వాహకులు గిరి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, కేతిరెడ్డి లతా రెడ్డి, డైరెక్టర్ రవీందర్ రెడ్డి, రామగిరి నరేష్, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## పండరిపూర్ స్వాముల పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్స్ వాడ నియోజకవర్గం నుండి పండరిపూర్ మహారాజ్ స్వాముల కాలినడకన పండరి పూర్ వరకు యాత్రగా వెళుతున్న సందర్భంగా పాదయాత్ర పోస్టర్ ను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల ముందుగా ఆవిష్కరణ చేయించిన స్వాములు. ఈకార్యక్రమం లోపండరి పూర్ మహారాజ్ స్వాములు రాములు మహారాజ్, నాందేవ్ మహారాజ్, కబీర్ మహారాజ్మాజీ ,మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, దేశాయ్ పేట్ సర్పంచ్ శ్రావణ్ కుమార్ ,బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వా రెడ్డి,బుడ్మి సర్పంచ్ నాందేవ్, బోర్లం గ్రామ నాయకులు గోపన్ పల్లి సాయిలు, సయ్యద్ జలీల్, సయ్యద్ సులేమాన్, తదితరులు, పాల్గొన్నారు.

## జె కే తాండలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోర్లం సొసైటీ చైర్మన్ సంగ్రామ్ నాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ గ్రామీణ మండలం జె కే తాండలో బోర్లం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా సొసైటీ వడ్ల కొనుగోలు కేంద్రం లో వడ్లు పెట్టాలని రైతులందరు 500 రూ బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలని బోర్లం సొసైటీ చైర్మన్ సంగ్రామ్ నాయక్ రైతులందరిని కోరారు. ఈ కార్యక్రమం లో సొసైటీ సెక్రెటరీ సురేందర్ ఏఎంసి మాజీ చైర్మన్ నర్సింలు, మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, .జె కే తాండ మాజీ సర్పంచ్ సంగ్య నాయక్, నాయకులు కే. బన్సీ లాల్ నాయక్, జగ్రామ్ నాయక్, జమ్లా నాయక్, బోడ చందర్ ,మన్నె చిన్న సాయిలు, నర్సింగ్ , గ్రామ రైతులు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## నూతన టిపిసిసి అధ్యక్షుని సన్మానించిన వర్ని మండల కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

నిజామాబాదులో నూతన టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శనివారం బాన్సువాడ నియోజకవర్గం వర్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం, కార్యకర్తలు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో, ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వర్ని గ్రామంలో జరుగుతున్నటువంటి రాజకీయ పరిణామాలను చర్చించగా, కాంగ్రెస్ పార్టీ కోసము పనిచేసిన ప్రతి కార్యకర్తకు తాము అండగా ఉంటామని వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## సచివాలయంలో ప్రెస్ మీట్లో పాల్గొన్న మాజీశాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ



హైదరాబాద్ మహానగరంలోని సచివాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజ నరసింహ తో ప్రెస్ మీట్ లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి , మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి , సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి , అద్దంకి దయాకర్ , ఇందిరా శోభ , అనిల్ కుమార్ యాదవ్,పాల్గొన్నరు.

## పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేశారు. జాల నర్సింహ్మా 36000, కొత్త విజయ్ కుమార్ 28000, కేమ మారయ్య 19500, రూపాయల చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో గ్రామశాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ. జిల్లా పార్టీ కార్యదర్శి నోముల మాధవరెడ్డి. గంజి కిష్టయ్య. జెల్ల మార్కండేయ. పెంబల్లక్రిష్ణ. పిట్ట క్రిష్ణ.నడికుడి లింగయ్య. కొత్త విజయ్. డాఎగంజి వెంకటేశ్వర్లు. దేప ప్రతాపరెడ్డి. గజం సత్యనారాయణ. తాడిపత్రి వెంకట్రావు. గజం మధుసూదన్. చిట్టిప్రోలు రమేష్.పానుగంటి గోపి. గోపరాజు మల్లేష్.కాస్గుల వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## నేటి స్త్రీ సంస్థ ఆధ్వర్యంలో 3కే వాక్ రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

### హైదరాబాదులో మొట్టమొదటి మహిళా పార్కును మహయాంలో కూకట్ పల్లిలో ఏర్పాటు చేసాం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కెసిఆర్ ప్రభుత్వంలో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరంలో మొట్ట మొదటి మహిళా పార్క్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద నేటి స్త్రీ సంస్థ ఆధ్వర్యంలో 3కే వాక్ రన్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మహిళలకు మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో వ్యాయామం చేసుకోవడానికి అనుకూలంగా పార్కులకు పెద్దపీట వేశారని అందులో భాగంగానే హైదరాబాదులో మొట్టమొదటి మహిళా పార్కును కూడా కూకట్ పల్లిలో ఏర్పాటు చేశామన్నారు. నగరంలో కాలుష్యం, ఉద్యోగ ఒత్తిడి అధిగమించడానికి వ్యాయామం చేయడం ఆరోగ్యానికి ఉపయోగకరమని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నేటి స్త్రీ సంస్థ వారికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృతజ్ఞతలు చెప్పారు.

TIMES OF VARTHA (20-10-2024)MADD_times of varha main (13-2).qxd 10/20/2024 6:28 AM Page 6



# భువనగిరి నియోజకవర్గానికి మహర్దశ

**బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అభివృద్ధికి నోచుకోని భువనగిరి నియోజకవర్గం**

**రూ.800 కోట్ల ప్రభుత్వ నిధులతో బృహత్తర అభివృద్ధి ప్రణాళిక**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి







అందిన కాడికి దోచుకో.... అవన్నీ దాచుకో.... అన్న చందాన బిఆర్ఎస్ పాలకులు వ్యవహరించిన తీరుతో ..

హైదరాబాద్‌కు కూతపెట్టు దూరంలో ఉన్న భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేకపోయిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వ 10 నెలల ప్రజా పాలనలో నియోజ కవర్గ వ్యాప్తంగా నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం తాను 800 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో అన్నదాతలకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించేందుకు బృహత్తర ప్రణాళికతో అభివృద్ధి పరిచి భువనగిరి నియోజకవర్గం రాష్ట్రం లోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేకు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని తమ క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగు దశాబ్దాల అనంతరం భువనగిరి నియో జకవర్గ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిగా తనను ఎన్నుకున్నందుకు ఆయన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 10 నెలల ప్రజా పాలనలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా ప్రాధాన్యత క్రమంలో ఎంచు కొని అభివృద్ధి పరిచేందుకు తమ ప్రభుత్వం లోని వివిధ మంత్రిత్వ శాఖల నుండి నిధులు తీసుకొచ్చి పూర్తి చేస్తున్నం దుకు తనకు తృప్తి కలిగిస్తుందన్నారు. అంతేగాక తనపై బాధ్యత లు కూడా పెరిగాయని ఆయన వివరించారు. చిన్న నీటిపారు దల శాఖ మంత్రి తోపాటు,రెవెన్యూ శాఖ మంత్రివార్యులతో కలిసి తమ నియోజకవర్గానికి కావలసిన నిధులను మంజూరు చేయించడంలో సఫలీకృతు దయ్యానని ఆయన అన్నారు.తన నియోజకవర్గం లోని ప్రజలకు శ్రేష్టమైన, స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కొండ పోచమ్మ ఎత్తిపోతల ప్రాజెక్టు నుండి ఘనపూర్ రిజర్వాయర్ ద్వారా 16 కిలోమీటర్ల మేర వాటర్ పైప్ లైన్ వేసి తన నియోజకవర్గ ప్రజలకు శ్రేష్టమైన త్రాగునీరు అందించేందుకు 2500 కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులను వెచ్చించనున్నానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. కొన్ని శబ్దాల కాలంగా మూసి పారివాహక ప్రాంతంలో కలిగి ఉన్న కాలువల నిర్మాణం కోసం 500 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించా నని, ఈ కాలువల కింద కలిగి ఉన్న 12 మండలాలలో సుమారు 70వేల ఎకరాల సాగు భూములకు నీరు అందే అవకాశం ఉందని ఆయన వివరించారు. భీమలింగం కెనాల్ ను 50 కోట్ల రూపాయలతో రీ మోడలింగ్ చేయనున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. బీబీనగర్ కాలువను ఆధునీకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశానని, అదేవిధంగా భువనగిరి, వలిగొండ, పోచంపల్లి నియోజకవ ర్గాలలో కలిగి ఉన్న రోడ్ల పునర్నిర్మాణం కోసం 26 కోట్ల పి ఆర్,15 కోట్లు సి ఆర్ ఆర్ నిధులు, ఎం ఆర్ ఆర్ 38 కోట్లు, ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద 9 కోట్లు, ఎస్టీ సబ్ ప్లాన్,ఆర్ డబ్లు,ఎస్ పథకాల కింద పది కోట్లు రూపాయలు,1,50 కోట్లు ఎస్ డి ఎఫ్ వెచ్చించి రోడ్లను ఆధునికరించనున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఇదిలా ఉండగా తన నియోజకవర్గంలోని పాఠశా లలను ఆధునికరించేందుకు ప్రభుత్వం నుండి 2 కోట్ల నిధులు తేనున్నానని, అమ్మ ఆదర్శ పాఠశాలలో నెలకొని ఉన్న వసతుల కల్పనా కోసం 7,84 నిధులను మంజూరు చేయించానన్నారు. అమృత కాల్ పథకం కింద 37కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో 37 వాటర్ ట్యాంకులను నిర్మించ నున్నారని తెలి పారు. చారిత్రాత్మక భువనగిరి కోట సుందరీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం 100 కోట్లు మంజూరు చేసిందని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం టూరిజం శాఖ 58 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, ఖేలో ఇండియా పథకం కింద భువనగిరి మండలం బహులార్థ సాధక ఇండోర్ స్టేడియం ను నిర్మించనున్నానని, భువనగిరి ఏరియా ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన 35 మంది ప్రభుత్వ డాక్టర్లను నియమించడం జరిగిందని, అంతేగాక 12 కోట్ల రూపాయలతో భువనగిరి మెడికల్ కాలేజ్ నిర్మాణం చేపట్టనుంన్నామని తెలిపారు. 20 కోట్ల రూపాయలతో నర్సింగ్ కళాశాల ను నిర్మించే ఉన్నామని, హెచ్ఎండిఏ, డి టి సి పి నిధులతో భువనగిరి పట్టణానికి అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికను సిద్ధం చేశానని తెలిపారు. అంతేగాక విద్యుత్ సప్లై లో అంతరాయం కలగకుండా 32 కేవి సామర్థ్యం కలిగిన సబ్ స్టేషన్ ను రెండు నెలల్లో నిర్మించి ప్రారంభించనున్నానని, అదేవిధంగా 7 33/11 కేవల సబ్స్టేషన్లను 100 కోట్ల నిధులతో నిర్మించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో 420, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం తో పాటు 40,000 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నామని వివరించారు పోచంపల్లిలో నేతన్నలకు 30 కోట్ల రూపాయలు నిధులను విడుదల చేశామన్నారు. భువనగిరి పట్టణంలో కోట్లాది రూపాయల ప్రభుత్వ నిధులను వేచ్చించి నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో వసతుల కల్పన కోసం కృషిచేయనున్నానని ఎమ్మెల్యే తెలిపారు. అందులో 94 కూరగాయల షాపులో 9 పూల షాపులు, 19 ఫ్రూట్స్ షాపులు,46 నాన్ వెజిటేరియన్ షాపులు, 16 కిరాణా షాపులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లో వినియోగదారుల సౌకర్యం కోసం నిర్మించడం జరిగిందని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన తమ ధాన్యాలను ప్రభుత్వం మద్దతు ధరతో, సన్న వడ్లకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల ప్రతి క్వింటాకు అధిక ధరతో విక్రయించుకునేందుకు గాను అనాజి పురం, నందనం, సూర్య పల్లి బొల్లెపల్లి, రెండు తండాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే అట్టహాసంగా ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసి ప్రక్షాళన, సుందరీకరణ కార్యక్రమాన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు అడ్డుపడితే తమ పార్లమెంట్ నియోజకవర్గం లోని ఎమ్మెల్యేలందరం కలిసి ప్రజా ఉద్యమాన్ని చేపట్టనున్నామ న్నారు. ఈ సమావేశాలు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పుత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, చిక్క వెంకటేష్, అవేస్,మజహార్, కౌన్సిలర్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ‘విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి’

**జిల్లా సివిల్ జడ్జి, యు తిరుపతి**

**విద్యార్థుల కు ఏ సమస్య వచ్చినా పోలీస్ స్టేషన్లకు రావాలి ధైర్యంగా**

**సమస్యలను ఎదుర్కోవాలి: సిఐ పెండ్యాల దేవేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మహబూబాబాద్ లో జిల్లా న్యాయపరమైన సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన, ఈ కార్యక్రమానికి జిల్లా సివిల్ జడ్జి యు. తిరుపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగం కల్పించిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని, న్యాయపరమైన సమస్యలు తలెత్తితే అధైర్య పడకుండా చట్టం కల్పించిన హక్కుల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. సమాజంలో చిన్న చిన్న అంశాలకే చాలామంది తమ అమూల్యమైన సమయాన్ని కోల్పోవడంతో పాటు కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని, అలాంటివి నివారించాలంటే ప్రతి ఒక్కరుచట్టాలను అర్థం చేసుకోవాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, సైబర్ నేరాల వల్ల చాలామంది విద్యార్థులు తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, యుక్త వయస్సు రాగానే ప్రేమ అనే పేరుతో భవిష్యత్తు అంధకారం చేసుకోవద్దని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు మంచివి కావాలని ఆయన సూచించారు. గ్రామాల్లో తల్లిదండ్రులు అనవసరంగా ఎవరితో గొడవలు పడకుండా ఉండాలంటే వారికి చట్టాలపై అవగాహన ఉండాలని అలాంటి బాధ్యత విద్యార్థులు తీసుకొని కుటుంబం, సమాజానికి తెలపాలని ఆయన కోరారు .చిన్న వయసులో వివాహం చేసుకుంటే ఆరోగ్యపరమైన, న్యాయపరమైన సమస్యలు వస్తాయని, భార్యాభర్తల మధ్య సరైన అవగాహన లేకపోతే విడాకులు తీసుకుని చాలామంది జీవితాలను నష్టపోతున్నారని ఆయన అన్నారు .ఒకవేళ తప్పనైన పరిస్థితులు ఏర్పడితే జీవిత భాగస్వామి నుంచి భరణం పొంది హక్కు ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన పెండ్యాల దేవేందర్ సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే క్రమంలో ఎవరి వలనైనా ఇబ్బందులకు గురైతే నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాలని, ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలని, దోషుల పట్ల చట్టం న్యాయం కఠినంగా ప్రవర్తిస్తుందని ,ఫోక్సు చట్టం గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె .స్వాతి ,సాదిక్ అలీ, రవి కిరణ్ ,చొప్పరి శ్రీనివాస్, కిరణ్ కుమార్ ,బి. శ్రీను, ఎండి రియాజ్, పి సురేందర్, ఎం నవీన్ కుమార్, పి సరిత ,ఎం భార్గవి, నాగేశ్వరరావు, సృజన, పూర్ణిమ, బి రవి, భాగ్యలక్ష్మి, రమేష్ ,లక్ష్మి ,కళావతి, సత్యనారాయణ,లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కబ్జాదారులకే కూల్చివేతల భయం

(మొదటి పేజీ తరువాయి)..

సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించిన మాజీ మంత్రి గీతారెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. రాజకీయాల్లో పదవుల కోసం పాకులాడే వారిని చూసాం కానీ, 2023 ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన గొప్ప వ్యక్తి గీతారెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ దేశం కోసం ప్రాణం అర్పించారన్నారు. ప్రధాని పదవులను త్యాగం చేసిన ఘనత సోనియా గాంధీ, రాహుల్ గాంధీలదని అన్నారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి పోలికా అని ప్రశ్నించారు. దేశ సమగ్రత కోసం 34 ఏండ్ల కిందట రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేపట్టారని గుర్తు చేశారు. ఆ యాత్రను స్ఫూర్తితో మత సామరస్యాన్ని కాపాడుకుంటూ తెలంగాణ అభివృద్ధికి ముందుకు సాగుతామన్నారు. ఆక్రమణలకు పాల్పడిన బడా బాబుల పట్ల హైడ్రా భూతమని, ప్రభుత్వ భూములను, నాళాలు, చెరువులను ఆక్రమించుకుని పెద్ద పెద్ద భవంతులు కట్టిన వారిపట్ల హైడ్రా అంకుశం లాంటిదని చెప్పారు. కొందరు దీన్ని అడ్డుకోవాలని, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారన్నారు. ఇలాంటి వాటికి రియల్ ఎస్టేట్ సంస్థలు భయపడొద్దని, వారికి తాను హామీ ఇస్తున్నానని అన్నారు. చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారు, 111 జీవోను ఉల్లఘించిన వారు మాత్రమే హైడ్రాను చూసి భయపడుతున్నారన్నారు. హైడ్రా అనగానే హరీశ్‌రావ్, కేటీఆర్ బయటకు వస్తున్నారని, పేదలకు మేలు జరిగితే ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. మూసీలో మగ్గిపోతున్న వారికి ఇండ్లు ఇచ్చి, వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. తాము వారిని గుండెల్లో పెట్టుకుంటుంటే బీఆర్ఎస్ నేతలు చూడలేక గుండెలు బాదుకుంటున్నారన్నారు. బిల్లా, రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్నారు.. అక్కడికి ఇక్కడికి కాదు.. జన్వాడ ఫామ్‌హౌస్‌కు పోదాం పదా అన్నారు. ౧నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్‌హౌస్ కట్టలేదా? ఫామ్‌హౌస్‌కు బుల్డోజర్ వస్తుందనే ఇక్కడ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు.

# జీవో 29 రద్దు చేయండి

(మొదటి పేజీ తరువాయి)..



ఆయనకు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తోడయ్యారు. నిరుద్యోగులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్, గజ్జెల నగేశ్, ముఠా జయసింహ, శ్రీనివాస్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి తదితరులు అక్కడకు చేరుకున్నారు. వారికి వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీనికి కొందరు నిరుద్యోగులు కూడా తోడయ్యారు. బీఆర్ఎస్ శ్రేణులు కూడా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఆందోళన కరంగా మారింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నేతలను, బండి సంజయ్ ను పోలీసులు వాహనాల్లోకి బలవంతంగా ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. కొద్దిసేపు అక్కడ ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. బండి సంజయ్ ను తీసుకెళ్లిన పోలీసులు ఆయన్ను నాంపల్లిలోగల బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వదిలారు.

# కూకట్‌పల్లి ఆర్‌టిసి డిపో కార్మికులకు దసరా ప్రోత్సహక కానుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి

టీజీఎస్ ఆర్‌టిసి కూకట్ పల్లి డిపో ఉద్యోగులందరికీ దసరా ఉత్సవాలు ప్రోగ్రాంలో భాగంగా కూకట్ పల్లి ఆర్‌టిసి కార్మికులు దసరా పండుగను పురస్కరించుకొని ప్రయాణికుల ను విజయవంతంగా వారి వారి గమ్య స్థానానికి చేర్చి, కూకట్ పల్లి ఆర్‌టిసి డిపోకు అధిక లాభాలు, అనుకున్న దాని కన్నా, ఎక్కువ లాభాలు సాధించిన ఉద్యుగుల కు, ఆర్ టి సి కూకట్పల్లి డిపో మేనేజర్ హరి వారికి చిరు కానుకగా దసరా బహుమతులు అందజేశారు. ఇచ్చిన టార్గెట్ ను అధిగ మించి, సాధించిన ఉద్యోగులకు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ హరి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, సావిత్రి, సహచర ఉద్యోగులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# విషవాయువులును గాలిలోకి వదులుతున్న పరిశ్రమలు

**ప్రాణాలు పోతున్నా పట్టించుకుని పిసీబీ అధికారులు**

**ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి**

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు రవిసింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జీడిమెట్ల, బొల్లారం కాజిపల్లి, పారిశ్రామిక వాడలోని రసాయన పరిశ్రమలు రాత్రివేళ వర్షం పడితే చాలు ఏరులై పారుతున్న రసాయనలు విషవాయువులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. రాత్రి అయ్యింది అంటే చాలు కాలనీ, బస్తీలలో పొగమంచులా వాయువులు కమ్ముకుంటున్నాయి. ఈ విష వాయువులు పీల్చి చాలా మంది రోగాల బారిననపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని రసాయన పరిశ్రమలను మూసివేయాలి అని డిమాండ్ చేసిన, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్.. కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ పారిశ్రామిక వాడలో రసాయనఘాటుతో నిత్యం. ఇబ్బంది పడుతున్న ప్రజలు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసిన ఏమాత్రం చలనం ఉండడం లేదు.. గతంలో పిసిబి కార్యాలయంలో పిర్యాదు చేస్తే కొంత సమయం కేటాయించి, పట్టించుకునేవారు. ఇప్పుడు ఎన్నిసార్లు పిర్యాదు చేసినా నిమ్మకు నీరుఎత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం, పిసిబి అధికారులు, ఈ విషయం పై వెంటనే స్పందించి విషవాయులను కొలిచే యంత్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.

# బోనకల్ విద్యుత్ శాఖ నూతన ఏఈగా మనోహర్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో శనివారం మనోహర్ బాధ్యతలు స్వీకరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిం చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయటంతో పాటు ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. నూతన ఏఈ ని పలువురు అధికారులు, రాజకీయ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.



# ఐకేపీ సెంటర్లు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

మండల కేంద్రంలోని నాగారం, నాగారం బంగ్లా, ఈటూరు, ఫణిగిరి, మామిడిపల్లి, పెరబోయిన గూడెంలోని ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్లను ఏపీఎం శోభ ఓపెనింగ్ చేసి రైతులు నాణ్యమైన వోడ్లని తీసుకొచ్చి గిట్టుబాటు ధరని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలొ ఐకేపీ సెంటర్ నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# తాటి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**కేజీ కేఎస్ నాయకులు గునిగంటి మోహన్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

తాటిచెట్లను తొలిగించిన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని కల్లుగీత కార్మిక సంఘం నాయకులు గుణగంటి మోహన్ అన్నారు. శనివారం ఆయన కల్లుగీత కార్మికులతో కలిసి తొర్రూర్ సర్కిల్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం బొజ్జన్నపేట గ్రామంలో కందుల దామోదర్ రెడ్డి కల్లుగీత కార్మికుల జీవనోపాధి అయిన తాడి చెట్లను తొలగించడం జరిగిందని తెలిపారు. అతనిపై కేసు పెట్టగా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. గీతన్నల జీవనోపాది అయిన తాడిచెట్లను తొలగించిన దామోదర్ రెడ్డి పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గునుగంటి మోహన్,దొనకాని.రామన్న, తొర్రూరు మండల అధ్యక్షులు దీకొండ మధు, నలమాస శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

